
# కొంగల కొలను



గురువర్యులవారు కళ్ళుమూసుకొని చెవులు తెరిచారు. శిష్యగణమంతా కళ్ళు తెరచి నోరు మూసుకున్నారు. ఆశ్రమమంతా ఆకు కదలని నిశ్శబ్దం ఆవహించుకుంది.

కొద్దిక్షణాలు ఒరిగాక అనుమానం తీరక పోవడం వల్లనేమో శిష్యులంతా ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకున్నారు. అది గ్రహించినట్టు గురువర్యులవారు తన కనురెప్పలు తెరవకుండానే శిష్యుల మనోకవాటాలు తెరిచి చూశారు. ఆయన పెదవి మీది చిరునవ్వు గుబురు గడ్డాన్ని చిన్నగా కదిలించింది.

శిష్యులందరూ ఆశ్చర్యపోతూనే అనుగ్రహం కోరుతున్నట్లు దోసిళ్ళుపట్టారు. గురువర్యులవారు అరచేతిని పాము పడగలా పెట్టి చేతిని ముందుకీ వెనక్కీ పాము కదిలినట్టు కదిపి దీవించారు. పాము కాటుకు పడిపోయిన వాళ్ళలా పాదాభివందనం చేస్తూ శిష్యులు ఆ దీవెనల్ని అందుకున్నారు. అనంతరం గురువర్యులు అంజనంవేసి చూపిస్తే దర్పణంలో కదిలే చలనచిత్రాన్ని శిష్యులు వీక్షించారు.

బోయవాడైన వాల్మీకి పాపకూపాలు ఎక్కిదిగి ఆఖర్న చేసి పావురాల జంటలో ఒకదాన్ని చంపడం దగ్గర్నుంచి మరోపావురం అగ్నికి ఆహుతి అవడం వరకూ- మాంసాహారుడు మహర్షి కావడం వరకూ- అన్ని రీళ్ళూ చూసి 'కృషివుంటే మనుషులు ఋషులవుతారు మహాపురుషులవుతారు' గానం విని కూడా శిష్యులకు కలగకూడని అనుమానమొకటి కలిగింది.

మసీదులో రాముడు పుట్టాడని కొత్త రామాయణం రచిస్తున్న అనేకమంది రామభక్తులైన వాల్మీకుల్ని శిష్యులు చూసారు. అంచేత పాప పరిహారం గురించి అటుంచి, పాపులు పుణ్యాత్ములు కావడం గురించే అనుమానం అంకురించింది. పైగా ఆ వాల్మీకికి జీవితకాలం పడితే ఇవాల రోజుల్లో ఒక్కరోజుకాదు ఒక్క క్షణంలోనే పాప పంకిలం జరిగి పుణ్యాత్ములయ్యే స్కీములొచ్చాయని' శిష్యులు వినికిడిగా విన్నారు. రూఢీగా తెలుసుకోగోరి వారంతా లజ్జుగిజ్జులు పడ్డారు. అలా గింజులాడుకుంటున్న శిష్యుల్ని కళ్ళు తెరవకుండానే చూసిన గురువర్యులవారు కథనిలా చెప్పడం ఆరంభించారు.



బమ్మిడి జగదీశ్వరరావు

పూర్వం జంబూద్వీపమనెడి తటాకముండెడిది. అది ఇప్పటికి యాభైమూడేళ్ళ క్రితంవరకూ కూడా అలానే వుండెడిది. అందులో చిన్నాచితకా పెద్దాపిచ్చుకలాటి అనేక రకాల చేపలు సహజీవనం చేస్తూ వుండెడివి.

ఇల్లీసులు, పిత్తపరిగిలు మొదలుకొని కొరమీనులవరకూ అనేకానేక కులాల తరగతుల చేపలుండేవి. ఆ చేపల్ని వలస కొంగలు కొన్నాళ్ళు ఏలాయి. ఆ తర్వాత స్వదేశీ కొంగలే ఏలాయి. ఏలుతున్నాయి. అయితే వలస కొంగలు పోతూపోతూ 'పొండి... మీకు స్వాతంత్ర్యం ఇస్తున్నాం' అన్చెప్పి ఎగిరి వెళ్ళిపోయాయి. పెద్ద చేపలకు కొంగలకు తప్ప చిన్న చేపలకు స్వాతంత్ర్యమంటే ఏమిటో ఎలా వుంటుందో చూడాలన్న కోరిక ఎప్పటికీ తీరలేదు.

శిష్యులారా! వింటున్నారా... అయితే స్వాతంత్ర్యమంటే 'ఏకతటాకముగా వున్న జంబూద్వీపం- ద్వితటాకాలు కావడమే'నని కొన్ని చేపలు కొత్త అర్థాన్ని చెపుతాయి. స్వాతంత్ర్యమంటే అంతకుమించి ఏంలేదని అంటాయి. అయితే ఈ తటాకాలలో ఒకదాని ఒడ్డున భరతుడు తిరిగేడని చెపుతారు. ఇంకో తటాకము పరమ పవిత్రమైనదిగా భావిస్తారు.

ఏ చెరువుల కొంగలు ఆ చేపల్ని ఏలుకొనేవి. ఆ చెరువుకీ ఈ చెరువుకి మధ్య సుందరమైన బుల్లి చెరువొకటి వుండేది. ఆ బుల్లి చెరువు మాదంటే మాదని రెండు పక్షాల కొంగలూ వేలాది చేపల్ని వేటాడాయి- తమ పాలనలోకి రానందుకు ఆగ్రహించి మరీ.

ఈమధ్య పవిత్ర భూమిగా భావించే చెరువులోని చేపలు కొన్ని ఎగిరి ఒడ్డుమీద పడ్డాయి. ఇవతలి చెరువు కొంగలు ఆ చేపల్ని లెక్కగట్టి సుమారు తొమ్మిదివందలుంటాయని అంచనాకొచ్చాయి. అంచనాకి వచ్చేముందే నాలుగొందలున్న ఒడ్డుమీద చేపల్ని 'చొరబాటు చేపలు'గా ముద్రవేసి తినేసాయి. మిగతా ఐదువందల చేపల్ని తినేయకుండా ఆగి "ఆ చెరువులోని చేపలు మన చెరువులోకి వచ్చాయి, మనం ఇలా చూస్తూ వూరు కుంటే అవతల చెరువు చేపలన్నీ మన చెరువుని ఆక్రమించుకుంటాయి. మన చెరువు వాళ్ళ అధీనంలోకి పోతుంది" అని కొంగలు చెరువు భక్తిని ప్రబోధించి రెచ్చగొట్టాయి.

"మనది భరతుడు తిరిగిన చెరువు. ఈ చెరువు వీరమాతలకు వీరపత్నులకు పుట్టినిల్లని మరోసారి నిరూపిద్దాం. మన మాతృచెరువులోని అంగుళం జాగాని కూడా వదులుకోము. ఒక్క నీటి చుక్కయినా తాగనివ్వం. అవతలి చెరువులోని ఒక్క చేపయినా ఇవతలి చెరువులోకి ఈది రావడాన్ని సహించం, అందుకు మా ప్రాణాలయినా అర్పిస్తాం" అని ముసలి కొంగలూ పడుచుకొంగలూ అన్నీకూడా ప్రతిజ్ఞ చేసాయి. చేపల చేత ప్రతిజ్ఞ చేయించాయి.

అప్పటికే చెరువుల మధ్యనున్న గట్టు మీద యుద్ధం ప్రారంభమైంది. ఈలోపల కొన్ని కొంగల వర్గాల మధ్య ఎన్నికల యుద్ధం ప్రారంభమైంది. పేరుకి చేపలే అయినా అవి ప్రజాస్వామ్యాన్ని, వలస కొంగల వారసత్వాన్ని స్వీకరించియున్నాయి. ప్రజాస్వామ్యమన్నాక ఎన్నికలు తప్పవు. చేపలు తమని పాలించే కొంగల్ని ఎన్నుకోవలసివుంది. అయితే అన్ని కొంగలూ కలిసి చెరువుగట్టుమీది యుద్ధాన్ని పలవరించాయి.

కొంగల్ని చూసి చేపలూ యుద్ధాన్ని పలవరించాయి!

** ** **

"అమ్మా యుద్ధమంటే ఏమిటి? ఎలా వుంటుంది?" అడిగింది బుల్లి చేపపిల్ల. తల్లి చంకదిగని ఆ బుల్లి చేపపిల్లకు అన్నీ అనుమానాలే.

"యుద్ధమంటే... యుద్ధమంటే..." తల్లి చేప నీళ్ళు నమిలింది. బుల్లి చేపపిల్ల తల్లిచేపని చూసి 'నీకూ తెలీదా?' అనుకుంది. అదేమాటని పైకి అంది. 'అది... అది' తల్లిచేప మళ్ళీ నీళ్ళు నమలడంతో ఆ ప్రశ్నని వదిలేసి బుల్లిచేప ఇంకో ప్రశ్న వేసింది.

"యుద్ధం మనచేపల మధ్యేనా? మన మందరమూ చేపలమేకదా? మనలో

మనకి యుద్ధమెందుకు?"

"మన చెరువులో నీళ్ళు తాగడానికి అవతలి చెరువు చేపలొస్తున్నాయి. అసలు అక్కడి కొంగలే చేపలకి ట్రైనింగునిచ్చి పంపిస్తున్నాయట..." తల్లిచేప వింత విషయం చెప్పినట్లు కళ్ళుగుండ్రంగా తిప్పింది.

"ఏ చెరువులో నీళ్ళయితేనేమమ్మా... మన చేపలన్నీ బతకాలిగాని... అసలీ కొంగలెందుకు యుద్ధాన్ని ప్రకటించాయి?" అడిగింది బుల్లి చేప.

"కొంగల పాలనలో మనమున్నాం, మన రక్షణ బాధ్యత వాటిదేగనుక... మనమే ఎన్నుకున్నాం గనుక ప్రశ్నించకూడదు. మన చెరువుని మనం కాపాడుకోవడం మనవిధి. అయినా నువ్వు చిన్నదానివి, ఇలాంటి విషయాలు పెద్దయితేగాని నీకు బోధపడవు" తల్లి చేప పిల్లకు చెప్పింది.

"అమ్మా... నేను కొంగరాజుని చూడాలే?" పట్టుబట్టింది బుల్లిచేప. తల్లిచేప ఎంత వారించినా వినలే. పైగా అల్లరి పెట్టింది బుల్లిచేప.

తల్లిచేప బుల్లిచేపని చంకదించి తన వెంట రమ్మంది. ఈదుతూ పోతున్న తల్లిని పిల్ల అనుసరించి నీటిపైకి జాగ్రత్తగా చేరింది. బుల్లిచేప ఎంతో ఆసక్తిగా చిన్ని కళ్ళని పెద్దవి చేసుకు చూస్తోంది. తల్లిచేప ఎంత వేగంగా నీటిపైకి తేలిందో అంతే వేగంగా బుడుంగుమని నీళ్ళలో మునిగి అడుగుకు పరిగెత్తింది. బుల్లిచేపకేమీ అర్థంకాకపోయినా 'అమ్మా.. అమ్మా...' అని అరుస్తూ తల్లితోక పట్టుకొని వెంటబడింది.

బుల్లిచేప ఆయాసం తీర్చుకుంటూ "ఎందుకే అమ్మా ఎవరో తరుముతున్నట్టు అలా పరిగెత్తావ్..." వగరుస్తూ అడిగింది.

తల్లిచేపకు ఎలా చెప్పాలో అర్థంకాలేదు. బుల్లిచేప మళ్ళీ అడిగింది "యుద్ధం గాని జరుగుతోందా?"

'కాసేపు నోరు మూస్తావా?" తల్లిచేప కసురుకుంది.

బుల్లిచేప పట్టించుకోకుండా తల్లిచుట్టూ ప్రదక్షిణం చేసింది. కొద్దిసేపటి తరువాత "అమ్మా ఇదేమిటి? రెండు స్తంభాలు నీటిపైనుంచి అడుగువరకూ ఎవరుపాతారు? అమ్మా... అమ్మా... ఈ స్థంభాలు నడుస్తున్నాయే" ఆశ్చర్యంగా అరిచింది.

ఆ అరుపునకు బుల్లిచేపకు తోబుట్టువు పిల్లచేప వచ్చి చేరింది.

అప్పటికే తల్లిచేప స్తంభాల్ని తడిమి అవి స్తంభాలుకావు. కొంగల కాళ్ళు అని గ్రహించి హఠాత్ పరిణామానికి గుండెల విసిపోతూ "రండి... పరిగెత్తండి మిమ్మల్నే" అని పిల్లలకు హెచ్చరికలు చేసి కదలబోయింది.

"మళ్ళీ ఏమయ్యిందే?" బుల్లిచేప తల్లి చేప చేష్టలకు విసుక్కుంది.

"నీకు చెప్పేటంత సమయంలేదు, సందర్భంకాదు. ముందు పరిగెత్తండి" తల్లిచేప కళ్ళెర్రజేసింది.

"చెపితేగాని రాము" బుల్లిచేప కళ్ళెగరేసింది.

"యుద్ధమొస్తోంది" తల్లిచేప అడుగున వున్న పొదల్లోకి దూరింది.

బుల్లిచేపకు భయంకన్నా ఆనందమే ఎక్కువ కలిగింది. యుద్ధాన్ని చూడవచ్చని దానికి చాలా కుతూహలంగా వుంది. అదే మాటని పిల్లచేపతోఅంది. పిల్లచేప, బుల్లిచేపా కలిసి జట్టుగా ఉత్సాహంతో అటూ ఇటూ వురికి నీటిమీదకు తేలాయి.

"అదేమిటి నీటిమీద తెల్లటి కొండలు?" అడిగింది బుల్లిచేప. అది అప్పుడే యుద్ధాన్ని మరిచిపోయింది. కొత్తగా తల్లి చంక దిగిందేమో. దానికి అంతా కొత్తగా వింతగా వుంది. ఆ ఆనందంలో బుల్లిచేప పిల్లచేప చెంపని ముద్దాడింది. పిల్లచేప తోకూపుతూ బుల్లిచేప అడిగినదానికి సమాధానం చెప్పింది.

**బుల్లిచేప ఈదులాడుకుంటూ కొంగగార్ని చూసి పిల్లచేప దగ్గరికి వచ్చింది. 'నువ్వెందుకు కొంగగార్ని ముట్టుకోవద్దని అన్నావో నాకర్థమయింద'ని అంది. కొంగగారు ఒక కన్నుమూసి మరోకన్ను తెరిచి తపస్సు చేసుకుంటున్నారని చెప్పింది. మన చేపల రక్షణకోసం భగవంతున్ని కొంగలు ప్రార్థిస్తున్నట్టు ఆ బుల్లిచేప భావించుకుంది. 'కొంగలకి తపోభంగం చేయించకూడదని నువ్వు వద్దన్నావ్ అవునా?' అని బుల్లిచేప అడిగిందేగాని పిల్లచేప ఏమంటున్నది వినిపించుకుంది కాదు. ఉత్సాహంతో అట్నుంచిటు ఇట్నుంచటు బుల్లిచేప తిరుగులాడింది.**

"తెల్లటివన్నీ కొండలు కావు, కొంగలు..."

ఆ మాటతో బుల్లిచేపకు అనేక విషయాలు అర్థంకావడం ఆరంభించాయి. తమ చెరువుకి చేపలకి కొంగలు కాపలా కాస్తున్నట్లు అమ్మ చెప్పింది నిజమేనని అనుకుంది. ఆ బుల్లిచేప పిల్లకి కొంగలమీద ఎంతో ప్రేమ కలిగింది. ఆపుకోలేక "నే వెళ్ళి కొంగగార్ని ముట్టుకోవచ్చా?" చాలా అమాయకంగా అడిగింది బుల్లిచేప.

పిల్లచేప వీల్లేదన్నట్టు అడ్డంగా తల వూపింది.

ఏం? ఎందుకూ? అని అడక్కుండా బుల్లిచేప ఈదులాడుకుంటూ కొంగగార్ని చూసి పిల్లచేప దగ్గరికి వచ్చింది. 'నువ్వెందుకు కొంగగార్ని ముట్టుకోవద్దని అన్నావో నాకర్థమయింద'ని అంది. కొంగగారు ఒక కన్నుమూసి మరోకన్ను తెరిచి తపస్సు చేసుకుంటున్నారని చెప్పింది. మన చేపల రక్షణకోసం భగవంతున్ని కొంగలు ప్రార్థిస్తున్నట్టు ఆ బుల్లిచేప భావించుకుంది. 'కొంగలకి తపోభంగం చేయించకూడదని నువ్వు వద్దన్నావ్ అవునా?' అని బుల్లిచేప అడిగిందేగాని పిల్లచేప ఏమంటున్నది వినిపించుకుంది కాదు. ఉత్సాహంతో అట్నుంచిటు ఇట్నుంచటు బుల్లిచేప తిరుగులాడింది.

పిల్లచేప బుల్లిచేపని పిలిచి మరిన్ని కొంగరాజుల్ని చూపిస్తానని తీసుకువెళ్ళింది.

దారిలో చాలా ఒంటిస్తంభాలు కనిపించేసరికి బుల్లిచేప బుర్ర వేడెక్కిపోయింది. యుద్ధమొస్తోందేమో?నని ఎందుకో అనుమానమొచ్చింది. ఆపుకోలేక నీటిపైకీ కిందికీ ఆ స్తంభాల ఎత్తుని కొలిచి "అబ్బో... వొంటిస్తంభం మేడమీద కొంగరాజులు జపం చేస్తున్నాయి" కొత్త విషయాన్ని కనుగొన్నట్టు పిల్లచేపకు చెప్పింది.

పిల్లచేప చెప్పింది వినకుండా ఎటో చూస్తుండేసరికి బుల్లిచేప కూడా అటువేసు దృష్టి సారించింది.

ఒక పెద్దచేప మరొక చిన్నచేపని మింగడానికి ప్రయత్నిస్తోంది. చిన్నచేప గింజులాడుతోంది. పెద్దచేప పట్టు విడిపోకుండా ప్రయత్నిస్తోంది. అలా ఆ రెండూ పెనుగులాడుతుండగా బుల్లిచేపకి 'యుద్ధమంటే ఇదేనేమో?' ననిపించింది. పిల్లచేపని అడిగేదేకాని అప్పటికే యుద్ధంలో చిన్నచేపని పెద్దచేప మింగేయడంతో తేరుకోలేకపోయింది. పిల్లచేప అక్కడ్నుంచి బుల్లిచేపను ఈడ్చుకువెళ్ళింది.

దారిలో పాయలుపాయలుగా కాలువలు గట్టి రక్తం. ఎర్రగా చిక్కగావుంది. బుల్లిచేపకు భయమేసి ఇదేమిటని అడిగింది.

'మన రెండు చెరువుల మధ్యనున్న గట్టుమీద యుద్ధం జరుగుతోంది తెలుసా?" అడిగింది పిల్లచేప.

తెలుసునన్నట్టు తలూపింది బుల్లిచేప.

"అక్కడ గాయపడిన మన సైనికులకు పనికొస్తుందని ఇక్కడ మన రక్తం స్టోరేజి చేసారు. నీకు తెలుసుగా మన అమ్మా నాన్నలతోపాటు అందరూ రక్తదానం చేసారు. అంత రక్తం అవసరంలేదని రక్తాన్ని ఇప్పుడు కాలువల్లో పోసారు..."

పిల్లచేప చెప్పిన విషయం బుల్లిచేపకు అర్థమయింది. కాని అంత భయంకరమైన యుద్ధానికి రక్తం ధారపొయ్యడం బుల్లిచేపకెందుకో నచ్చలేదు.

ఇంతలో బుల్లిచేపకు హఠాత్తుగా చీకటయింది. పిల్లచేపను కేకవేసి "ఏమిటి యుద్ధమొచ్చిందా? పగటిపూట రాత్రయిపోయిందేమిటి? చీకటి కమ్మేసిందేమిటి?" వణికిపోతూ అడిగింది.

"కంగారుపడకు. మనమిప్పుడు ఓ పెద్దచేప నోట్లో వున్నాం. కొద్దిసేపట్లో మనం దాని చెంపల నుండి వదిలే నీట్లోంచి బయటపడతాం..." పిల్లచేప చెపుతుండగానే బుల్లిచేప ప్రాణం పోయినట్టు కళ్ళు మూసుకుంది. అంతలోనే పెద్ద ప్రవాహానికి కొట్టుకుపోయినట్టు అయిన, కళ్ళు తెరిచేసరికి... వెలుగు... పిల్లచేప చెప్పినట్లే బయటి ప్రపంచానికి రావడం బుల్లిచేపకు దిగ్భ్రమని కలిగించింది. ఊపిరి తీసుకుంది. 'వాటి పంటికింద పడితేనో' ఊహించబోతే వళ్ళంతా చెమట పట్టింది. ఇలాంటి చేపలు చాలావుంటాయని పిల్లచేప చెప్పింది. వాటి బారిన పడకుండా బతకాలని బామ్మ చెప్పిన మాటలు బుల్లి చేపకు గుర్తుకువచ్చాయి. యుద్ధమంటే మరికొంచెం అర్థమయింది దానికి.

"అయితే మనం నిరంతరం యుద్ధం చెయ్యాలన్నమాట..."

బుల్లిచేప అన్నమాటని పిల్లచేప వినిపించుకోలేదు. అక్కడన్నీ పెద్దచేపలు ఎదురయేసరికి తప్పించుకుపోవడమెలాగో ఆలోచిస్తూవుంది. పిల్లచేప చూస్తున్నవేపే బుల్లిచేప కూడా చూస్తూ వుండిపోయింది.

పెద్దచేపలు చిన్నచేపల్ని చిన్నచేపలు అంతకన్నా చిన్నగావుండే చేపల్ని గుటుక్... గుటుక్మని మింగుతున్నాయి.

ఓ చిన్నచేపని దానికంటే పెద్దచేప మింగి తోక తిప్పేలోపే మరో పెద్దచేప దాన్ని మింగేసింది. ఒక చేప కడుపులోపల ఇంకో చేప. ఆ కడుపులోగల చేప కడుపులోపల ఇంకో చేప... అరలు అరలుగా ఊహించేసరికి- బుల్లిచేప ఒళ్ళు జలదరించింది. 'మన అమ్మ దగ్గరికి తీసుకుపోవా?" అని పిల్లచేపని బతిమలాడింది. పిల్లచేప రాతికన్నంలో దాక్కుంటే తనూ దాని వెనకాతలే దాక్కుంది.

పెద్దచేపలు అక్కడ్నుంచి పోవడంతో- పిల్లచేప వెంటే బుల్లిచేప బయటకు వచ్చింది. కొంతదూరం ఈదేసరికి బుల్లిచేప ఆలోచనలు దాన్ని ముందుకు పోనివ్వడంలేదు. ఆగిపోయింది. ఏమన్నట్టుగా చూసింది పిల్లచేప.

"కొంగలు మనల్ని కాపాడవా?"

బుల్లిచేప మాటకు పిల్లచేప ఎగాదిగా చూసింది.

తన ప్రశ్న అర్థం కాలేదేమోనని బుల్లిచేప మళ్ళీ అడిగింది.

"ఈ కొంగలు పెద్దచేపల్ని ఏమిచేయలేవా?"

పిల్లచేప అయోమయంగా చూసి తోకతో తల గోక్కుంది. ఆ తర్వాత మాటాడకుండా పోతుంటే బుల్లిచేప అనుసరించింది. పిల్లచేప ఓచోట ఆగి, బుల్లి చేపను చూడమంది.

ఓ పెద్దచేప నల్లని రాతిలా వుండి నీటిపైవరకూ తేలి వీపుకు ఎండ కాస్తోంది. ఆ వీపు మీద ఓపదికొంగలు ఒంటికాలితో కొన్ని, మరికొన్ని రెండుకాళ్ళతో నిల్చున్నాయి. చేప నిదురపోతున్నట్టు వుంది. కొంగలు తపస్సు చేసుకుంటున్నట్టున్నాయి. వాటి మధ్య అంత స్నేహం వుండడం బుల్లిచేపకే కాదు పిల్లచేపకూ అర్థంకాలేదు.

కొన్ని కొంగలు అలాంటివే మరికొన్ని చేపల చెవుల్లోని గులుము తీసుకు తింటున్నాయి. పత్యంగా వుందేమో చేపలు కళ్ళు తెరిచి నిద్రపోతున్నాయి. వాటి సాన్నిహిత్యానికి బుల్లిచేప కళ్ళు పులుముకొని మరీ చూసింది. నమ్మక తోకని వంచి వంటికి గుచ్చుకొని కలకాదు అనుకుంది. భయం మరిచి ఆశ్చర్యంతో అటూఇటూ తిరిగింది. ఏదో పెద్దచేప ఏరిగితే మలం పైకి తెట్టలా తేలింది. కొంగలు అమృతం దొరికినట్టు అటుఎగిరి ఇటు ఎగిరి ఆ తెట్టని తన్నుకు తింటున్నాయి.

బుల్లిచేపకు కొంగలమీద గౌరవం పోయింది. చెడు సహవాసమేగాక చేస్తున్న చర్యకు 'కొంగల పాలన మనకొద్దు' అని అమ్మకు చెప్పాలనుకుంది.

పిల్లచేప పిలుపుతో బుల్లిచేప ఉలిక్కిపడి వెనక్కి వచ్చింది. భయంభయంగా ఆ పెద్ద చేపల, కొంగల గుంపుని దాటి ఆ చేపపిల్లలు చెరువు కడుపులో పడి పట్టుకు దొరక్కుండా తిరుగుతున్నాయి.

బుడుక్‌మని చప్పుడు కావడంతో బుల్లిచేప తలెత్తి చూసింది. ఒక కొంగ నీట్లోంచి తలపైకెత్తింది. దాని కోరల మధ్య చేపపిల్ల. బుల్లిచేప చుట్టూ చూసింది. పిల్లచేప కనబడలేదు. బుల్లిచేప కళ్ళల్లో నీళ్ళు తిప్పుకుంటూ నీటిపైకి చేరింది. అప్పటికే పిల్లచేప ఆ కొంగ అంగుట్లోకి వెళ్ళిపోయింది.



అటువేపూ ఇటువేపూ వున్న కొంగ రాజములు అదే సమయంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికని ఎలక్షన్లో నిలుచున్నాయి. యుద్ధం ఎజెండా మీదకొచ్చింది. చెరువుమీది భక్తికి చేపలు రాలాయి, ఓట్లలా. చెరువుమీద భక్తిని ప్రకటించదానికి యుద్ధమొక అవకాశాన్నిచ్చింది. అంచేత యుద్ధమప్పుడే ముగిసే సూచనలు కనిపించలేదు. కాని యుద్ధమునకయ్యే ఖర్చు కోట్లకు పడగలెత్తినది.

కొంగ తిరిగి ఒంటి కాళ్ళమీద తపస్సు చేసుకుంటోంది.

'ఇదెక్కడి అన్యాయం? కొంగల పాలనలో చేపలకి బతుకులేదా?' అని బుల్లిచేప ఏడుస్తూ అడిగింది.

'మా తపోపాలనకు భంగం కలిగించే ఏ చేపనైనా భక్షించే హక్కు శాంతిభద్రతల రీత్యా మాకుంది" అన్చెప్పి ఆ కొంగరాజము తిరిగి కళ్ళుమూసి- ఒక కన్ను తెరచి చూస్తూ ఒంటికాలిమీద తపస్సు చేయనారంభించింది.

** ** **

గట్టుమీద ఎగిరిపడ్డ చేపలు చచ్చాయి. కాదు చంపివేయబడ్డాయి. అయినప్పటికీ యుద్ధం ఆగిపోలేదు. రెండు చెరువుల మధ్య చెలరేగిన చిచ్చు ఆరకుండా మండుతూనే వుంది. 'బుల్లిచెరువు' కోసం ఇదే నెపంతో కొంగలు తమతమ సైన్యాన్ని దించాయి. యుద్ధం కొనసాగుతూనే వుంది.

యుద్ధం కోసం కోట్ల రూకలు ఖర్చు కాసాగింది. కొంగలు జోలెపట్టాయి. చేపల దగ్గరకొచ్చి చందాలు దండాయి. చేపలు కూడా స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వసాగాయి.

పత్రికలు పతాక శీర్షికన ప్రచురించాయి. దృశ్య, శ్రవణ మాధ్యమాలు కూడా కొంగ నాయకుల ప్రసంగ పరంపరలతో చెరువుమీద భక్తిని చేపలమీదకి పంపాయి. చేపలు తమ జీతంలో ఓరోజు పైకాన్ని త్యాగం చేసాయి. పసిపిల్ల చేపలు- 'చేపలహారం'గా నిలబడి గట్టుమీది సైనికులకి వందనాలు తెలిపాయి.

అవతల చెరువు చేపలకి గడ్డమూ నలుపూ వుంటుందన్చెప్పి ఇవతలి చెరువులోని ఏయే చేపలకు గడ్డమూ, నల్లదనమున్నా అసహ్యించుకుంటున్నాయి. ఈసడింపుగా చూసాయి. తమతోపుట్టి పెరిగిన చేపల్నే పరాయి చేపలుగా చూసాయి.

అయినా యుద్ధం అంతం కాలేదు.

అటువేపూ ఇటువేపూ వున్న కొంగ రాజములు అదే సమయంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికని ఎలక్షన్లో నిలుచున్నా యి. యుద్ధం ఎజెండా మీద కొచ్చింది. చెరువుమీది భక్తికి చేపలు రాలాయి, ఓట్లలా.

చెరువుమీద భక్తిని ప్రకటించడానికి యుద్ధమొక అవకాశాన్నిచ్చింది. అంచేత యుద్ధమప్పుడే ముగిసే సూచనలు కనిపించలేదు. కాని యుద్ధమునకయ్యే ఖర్చు కోట్లకు పడగలెత్తినది.

అందులకవసరమయ్యే ధనం కోసం శాసనాన్ని జారీచేసాయి కొంగరాజములు. 'చెరువుభక్తి'గల చేపలన్నీ తమతమ తెల్ల ధనంతోపాటు నల్లధనాన్ని ముందుకొచ్చి ఇవ్వాలని కోరాయి. నల్లధనానికి ఆదాయపు సుంకము చెల్లించనక్కర్లేదని, ఇదొక మంచి మార్గమని, అవకాశమని అందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసాయి.

అప్పటికే గట్టుమీది సైన్యంలో కొంత నేలకొరిగిపోవడంతో, ఆ ఒరిగిన నిర్జీవ శరీరాల్ని చెరువులోకి తీసుకురావడంతో, బతుకుతెరువు కోసమని సైన్యంలో చేరిన చిన్న చేపల కుటుంబాలు బావురుమన్నాయి. మిగిలిన చేపలన్నీ ఏదో ఘన కార్యం సాధించినట్టు జేజేలు పలికాయి. సైన్యంలో చేరిన పెద్ద చేపలకు అది బతుకుతెరువుకాదు, కీర్తికరువు తీరుతుందని పంపాయి కన్నచేపలు. తమ పిల్ల చేపలు తిరిగి ఇంటికి రాకపోయినా కీర్తి దాంతోపాటు కనకమూ వచ్చి చేరాయి.

సైన్యంలో వీరమరణం పొందిన చేపలకు అధికార లాంఛనాలతో కొంగలు గౌరవ వందనాన్ని తెలియజేసాయి. అలాగే ఆయా చేపల కుటుంబాలకు నిధులను ఇచ్చి, ఇంటికో చేపకు ఉద్యోగాన్నిస్తామని ప్రకటించాయి.

అదిగో... అలాంటి సందర్భం పాపాత్ముల్ని కడిగికడిగి పునీతుల్ని చేసింది. 'చెరువు ద్రోహులు'గా గిట్టనివాళ్ళు అనొచ్చునుగాని వారంతా 'చెరువు భక్తులు'గా చెప్పుకొనే వీలూ అవకాశమూ కొన్ని పెద్ద చేపలకు కలిగింది.

మద్యపు మధువుని తయారుచేసిన 'మచ్చ' చేపలు- ఎన్నో చేపల... వాటి కుటుంబాల ఉసురు పోసుకున్నాయన్న అపవాదుని మోసి యున్నాయి. కాని యుద్ధ సమయంలో తమతమ వృత్తుల్ని కొనసాగిస్తూనే అవి ధనత్యాగాన్ని చేసి తమ దాతృత్వాన్ని ప్రకటించి ఆమచ్చల్ని చెరిపేసుకున్నాయి.

అలాగే చలనచిత్రాల్లో నటించే 'రంగు' చేపలు- ఎన్నో ఏళ్ళతరబడి ఆదాయపు పన్ను ఎగవేసి చెల్లించక తిరుగుతున్నా, శాసనాల్ని లెక్కచేయకపోయినా ఆపద సమయంలో చెరువు భక్తితో చెల్లించిన విరాళాలు వాటివాటి పాత రంగుల్ని కడిగి పారేసాయి.

చిన్నాచితకా చేపల్ని చంపుకుతిని బతికే 'బడా' చేపలు- ఎన్నో ఏళ్ళుగా నేర ప్రవృత్తి కలిగివున్నా- అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో మాత్రం చెరువు భక్తిని నిలుపుకోవడం ద్వారా కొంగలవే కాదు చేపల మన్ననలనూ పొందగలిగాయి.

ఎందరిళ్ళనో కూల్చేసిన 'దిబ్బ' చేపలు- యుద్ధంలో నేలకొరిగిన చేపలకు ఇళ్ల స్థలాన్ని కేటాయించి ప్రకటించి ఇళ్లస్థలాల అమ్మకాన్ని పెంచుకున్నాయి. అంతేకాక చెరువు భక్తుల జాబితాలో చేరిపోయాయి.

ఇంకా చీకటియాపారం చేసే నల్లచేపలు చేతులు దులుపుకుంటూ వచ్చి చేతికి ఎముకలేకుండా దానధర్మాలు చేసాయి. సంఘంలో గౌరవంతోపాటు స్వర్గంలో చోటూ సంపాదించుకున్నాయి. కొంగల పక్కన కొలువుదీరి కూర్చున్నాయి.

కొంగలలో చెరువు భక్తి బాగా గలిగిన కొంగలు చేపలచే ఎన్నుకోబడి తిరిగి రాజ్యాధికారంలోకి వచ్చాయి.

** ** **

గురువర్యులవారు కళ్ళు విప్పారు.

శిష్యులంతా చెరువులనబడే తటాకాల వద్దే వుండిపోయినట్టు ఆయన గ్రహించారు. గడ్డాన్ని తత్వచింతనని సృజించినట్టు అతిసున్నితంగా సృజించారు. కొంత కాలవ్యవధినిచ్చాక శిష్యులు తిరిగి కుటీరానికి వచ్చారు.

"కొంగల కొలను చూసాక మీకేమర్థమయింది?" గురువర్యులు ప్రశ్నించారు.

"యుద్ధమనివార్యమనిపిస్తోంది..." శిష్యులు సమాధానమిచ్చారు.

ఆ సమాధానం తాలూకు అర్థం సరిగా బోధపడ్లేదు గురువర్యులకి. ఆయనను ఎన్నెన్నో గూడార్థాలు దొలుస్తున్నాయి. కొంగల కొలనులో చాలా యుద్ధాలున్నాయి. మరి శిష్యులు ఏ యుద్ధం అనివార్యమన్నారో అతనికి తెలియలేదు. తెలుసుకోవడానికి, తిరిగి శిష్యుల్ని అడగడం చిన్నతనంగా తోచి గురువర్యులు మరి ప్రశ్నించలేదు. అంచేత ఆయన తిరిగి పాఠ్యాంశంలోకొచ్చారు.

".... అంచేత పునీతులు కావడానికి వాల్మీకిలా జీవితకాలమే నిరూపణకు నిలబడక్కర్లేదు. అంతిమ ఆపద్ధర్మ సమయాల్లోని ఒక్క క్షణమైనా నిరూపణకు నిలబడి నిగ్గు తేలుస్తుంది. పాపాత్ముల్ని కడిగి పుణ్యంతో పునీతుల్ని చేస్తుంది"

గురువర్యులవారు కొంగల కొలనులోని అచ్చం కొంగరాజంలానే కళ్ళుమూసి తెరిచీ తపస్సుకు ఉపక్రమించాయి.

కొంగల కొలనులోని బుల్లిచేప పిల్లలా శిష్యులంతా అనేకానుమానాలతో అక్కడ్నుంచి కదిలారు. ●

## అరెభాయ్... నేనొస్తున్నా!

ముగ్గురు అతితెలివైన స్నేహితులు సరదాగా అడవికి వెళ్ళారు. వాళ్ళకు దార్లో ఒక మామిడిచెట్టు కనిపించింది. దాని కాయలు కోయాలని ఒకడు వొంగుంటే మరొకడు అతని వీపుపైఎక్కి వొంగున్నాడు. మూడోఅతను రెండోఅతని వీపుపై ఎక్కి కాయలు కోయడానికి ప్రయత్నిస్తే కాయలు అందలేదు. అప్పుడు మూడోవ్యక్తి అరె భాయ్... ఇంకో భయ్యా ఉంటే కాయలు అందేవి అన్నాడు.

నేలమీద వొంగున్న మొదటి వ్యక్తి "అరెభాయ్... నేను వస్తున్నాను" అని లేచి నిలబడ్డాడు...అంతే...